నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నిజామాబాద్

శుక్రవారం 8 డిసెంబర్ 2023
FRIDAY, DECEMBER 8, 2023

NIZAMABAD

పేజీలు : 8
PAGES



తండ్రి వేముల సురేందర్‌రెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి

## కాంగ్రెస్‌కు కౌంట్ డౌన్

- హామీల అమలుకు వెంటాడుతాం.. పోరాడుతాం..
- ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదు
- ఇది చిన్న విరామం మాత్రమే
- ఆ తర్వాత రెట్టించిన వేగంతో ముందుకెళ్దాం..
- 2 శాతం ఓట్ల తేడాతోనే కాంగ్రెస్ గద్దెనెక్కింది
- మోసంతో గెలిచిన పార్టీ ఎక్కువ రోజులు నిలవదు.. ధర్మమే గెలుస్తుంది
- బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

వివరాలు 8లో

**తెలంగాణలో** కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. నూతన కేబినెట్‌లో 12 మందికి చోటు లభించింది. అయితే, మంత్రిమండలిలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు ప్రాధాన్యం దక్కలేదు. కనీసం రెండు మంత్రిపదవులు వరిస్తాయని భావించినా తొలివిడుతలో ఏ ఒక్కరికీ అవకాశం రాలేదు. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో బోధన్, నిజామాబాద్ రూరల్, జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గాల్లో కాంగ్రెస్ గెలుపొందింది. ఈ నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలో కనీసం ఇద్దరికి అమాత్యయోగం వరిస్తుందని అనుకున్నారు. బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డికి తొలి విడుతలోనే బెర్త్ ఖాయమని ప్రచారం జరిగింది. అలాగే, మరో సీనియర్ నేత, రేవంత్‌రెడ్డి కోసం కామారెడ్డి సీటు త్యాగం చేసిన షబ్బీర్‌అలీకి సైతం చాన్స్ లభించినట్లేనని అంతా భావించారు. కానీ, తొలివిడుతలో ఈ ఇద్దరికీ అవకాశం రాలేదు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు అసలు కేబినెట్‌లోనే చోటు లభించలేదు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే తమకు పదవులు వస్తాయని భావించిన వారికి నిరాశే మిగిలింది. రెండో విడుతలో చేపట్టే మంత్రివర్గ విస్తరణలో ఉమ్మడి జిల్లా నుంచి ఒకరు లేదా ఇద్దరికి చాన్స్ లభించే అవకాశముందని భావిస్తున్నారు.

– నిజామాబాద్, డిసెంబర్ 7 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)



# కేబినెట్‌లో చోటేది?



ఉమ్మడి జిల్లాకు ప్రాధాన్యం కరువు

3లో..

- కొలువుదీరిన కొత్త ప్రభుత్వం
- తొలి విడుతలో దక్కని అవకాశం
- నిరాశలో ఆశావహులు
- రెండో దఫా మంత్రివర్గ విస్తరణపైనే ఆశలు

## పొగాకు.. సాగుబాగు

- ఆసక్తి చూపుతున్న రైతులు..
- ప్రైవేటు కంపెనీలతో ఒప్పందం
- తెలంగాణ, మహారాష్ట్రలో 11వేల టన్నుల కొనుగోలు లక్ష్యం

5లో..





**గులాబీ బాస్** కేసీఆర్‌ను మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా, మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్ గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఎర్రవల్లిలోని ఫాంహౌస్‌లో కేసీఆర్‌తో సమావేశమైన ఇద్దరు నేతలు.. ఎన్నికల తీరు, పార్టీ ఫలితాలపై వివరించారు.

– ఖలీల్‌వాడి, డిసెంబర్ 7